క్లుప్తంగా

కలెక్టరేట్ ఎదుట ఆందోళన

భువనగిరిటౌన్ : ఐక్య పోరాటాల ద్వారా డిమాండ్లను సాధించుకోవచ్చని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు సూచించారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళనకు వారు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. సమస్యను రాష్ట్ర యూనియన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు

యాదగిరిగుట్ట: పల్లెలు, పట్టణాల్లో బీజేపీని బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలను నియమిస్తున్నామని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్ తెలిపారు. యాదగిరిగుట్టలోని 12 వార్డులకు బూత్ అధ్యక్షులను ఎలక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. 12 వార్డుల్లో 14 మందికి గాను 11మంది బూత్ అధ్యక్షులను నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రచ్చ శ్రీనివాస్, కర్రె ప్రవీణ్, ఆకుల చంద్రమౌళి, బందారపు మల్లేష్, బోద రాధ, రంగ రేఖ, బొమ్మగాని రాజమణి, నరేష్, బొజ్జ శివ, ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్ : డీఆర్‌డీఓ

బొమ్మలరామారం : పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేషుగ్గా ఉన్నాయని డీఆర్‌డీఓ నాగిరెడ్డి కితాబిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మంగళవారం మండలంలోని జలాల్‌పూర్‌లో సామూహిక మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్వహణ తీరు బాగుందని కార్మి కులను అభినందించారు. అనంతరం జెడ్పీ సీఈఓతో కలిసి కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఏపీఓ శ్రీలక్ష్మి, ఈసీ పుష్ప పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ


ఆలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఈనెల 15, 16, 17తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడారు. సమావేశంలో కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, బూరుగు కృష్ణారెడ్డి, బండారు నర్సింహ, పాష, సైదులు, గోశిక కరుణాకర్ పాల్గొన్నారు.
ఆలేరురూరల్ : చౌటుప్పల్‌లో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం ఆలేరులో ఆ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎంఏ ఇక్బాల్, దూపటి వెంకటేష్, మొరిగాడి రమేష్, సుదగాని సత్యరాజయ్య, జూకంటి పౌల్, తులసయ్య పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ఆలేరురూరల్: గర్భిణులు, బాలింతలు, చిన్నారు లకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి అన్నారు. మంగళవారం బాహద్దూర్‌పేట అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. గర్భిణులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ ఉన్నారు.

దుస్తులు పంపిణీ

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుండ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్ల లకు యూనిఫాంను మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జంగమ్మ అందజేశారు. కార్యక్రమంలో టీచర్ అక్తర్, ఆయా మంగ పాల్గొన్నారు.

రోడ్ల దుస్థితి చూడతరమా!

రామన్నపేట : మండలం వెల్లంకి గ్రామం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే బీటీరోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వెల్లంకి- సుంకెనపల్లి, వెల్లంకి-గొల్నేపల్లి గ్రామాల మధ్య 2003 సంవత్సరంలో నిర్మించిన బీటీరోడ్డుకు ఇరవై ఏళ్లుగా మరమ్మతులు చేయక పోవడంతో గుంతలు ఏర్పడి, బీటీ లేచిపోయి ఆనవాళ్లు కోల్పోయింది. రోడ్డు మరమ్మతులకు రెండేళ్ల క్రితం రూ.1.40కోట్లు మంజూరయ్యాయి. పలుమార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అదేవిధంగా వెల్లంకి-పెద్దకాపర్తి గ్రామాల మధ్య గల బీటీరోడ్డుపై చాలా చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.


వెల్లంకి - పెద్దకాపర్తి గ్రామాల మధ్య ధ్వంసమైన రోడ్డు


వెల్లంకి - సుంకెనపల్లి గ్రామాల మధ్య బీటీరోడ్డు ఇలా..


వెల్లంకి - గొల్నేపల్లి గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డు

మానవ హక్కులను పరిరక్షించాలి

● భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి

భువనగిరి : మానవ హక్కులను పరిరక్షించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో నేషనల్ హ్యూమన్ రైట్ జస్టిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అనంతరం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన విద్యార్థి సైపానాజ్‌తో పాటుకళాశాల టాపర్స్ సమీనా, కీర్తన, రజిని, భావనలను శాలువతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ కమిషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఇంతియాజ్, డిడబ్ల్యూవో నర్సింహారావు, ఎస్సై లక్ష్మీనారాయణ, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కోడారి వెంకటేశం, కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి,మైనార్టీ జర్నలిస్టు ఫేడరేషన్ ఇస్తియాక్ అహ్మద్, కళాకారుడు గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.


విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న ఆర్డీఓ

సబ్‌జైల్‌లో ..

భువనగిరిటౌన్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు ఆదేశాల మేరకు మంగళవారం భువనగిరిలోని సబ్ జైలులో మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి వి.మాధవిలత న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం ఖైదీలకు పండ్లు పంపిణీ చేసారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జైపాల్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరిలో ర్యాలీ

భువనగిరిటౌన్: మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సార్ప్ స్వచ్ఛద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ కళాశాల ఆవరణ నుంచి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రిన్సిపాల్ పాపిరెడ్డి జెండా ఊపి ర్యాలి ప్రారంభించారు. కార్యక్రమంలో సీడీపీవో శైలజా, డీఆర్‌డీఏ ఏపీడీ అనంద్, మల్లేశం, శైలం, శంకర్, ప్రమీల, సఖీ సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : ఏసీపీ

రామన్నపేట : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ కె.మధుసూదన్ రెడ్డి సూచించారు. మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతాలు, ఓటీపీలను చెప్పకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన యాప్‌లను, లింక్‌లను ఓపెన్ చేయకూడదని సూచించారు. ఫోన్ హ్యాక్ అయితే 1930 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించి బ్యాంక్ అకౌంట్లను లాక్ చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య ఏఎస్ఐ సురేందర్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ

మానసిక వికాసానికి క్రీడలు దోహదం


బొమ్మలరామారం : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జెడ్పీ సీఈఓ శోభారాణి


మోటకొండూర్ : వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

వలిగొండ : మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మండల ప్రత్యేక అధికారి జగన్నాథం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడోత్సవాలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, యువజన క్రీడోత్సవాల అధికారి ధనుంజయ్య, ఎంఈఓ భాస్కర్ పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం

బొమ్మలరామారం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని చీకటిమామిడిలోని బీసీ గురుకుల పాఠశాలలో మంగళవారం సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ప్రిన్సిపాల్ సునీతా రెడ్డి, పీడీలు నర్సింహ, గోపాల్ పాల్గొన్నారు.
మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను మంగళవారం ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, ఎంపీడీఓ ఇందిరలు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీలు మల్లేశం, నాగరాజు, రజిత, రాజగోపాల్, భాగ్యశ్రీ ఉన్నారు.
రాజాపేట: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం క్రీడాపోటీలు ప్రాంభించారు. మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ నాగవేణి, కన్వీనర్ ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో పీడి మధు, శోభారాణిలు, పీఈటీలు పాల్గొన్నారు.
బీబీనగర్: సీఎం కప్ క్రీడా పోటీల వారోత్సవాలను బీబీనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వృద్ధిలో యూత్ కాంగ్రెస్ పాత్ర చాలా కీలకం

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : పార్టీ అభివృద్ధిలో యూత్ కాంగ్రెస్ పాత్ర చాలా కీలకమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన పట్టణ కేంద్రానికి చెందిన పెద్దగోని మౌనికను మంగళవారం ఎమ్మెల్యే అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పెద్దగోని రమేష్, సందగళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.


మౌనికను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సీఎం మౌనం వీడాలి

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ అమలుపై సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వీడాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అందరికంటే ముందుగా తెలంగాణలోనే అమలు చేస్తామని గొప్పలు చెప్పిన సీఎం ఇప్పుడు ఎందుకు అమలు చేయడంలేదో చెప్పాలని నిలదీశారు. అనంతరం మండల, మున్సిపాలిటీ కమిటీలను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బొడ్డు శ్రావణ్, ప్రధానకార్యదర్శిగా ఎర్ర గౌతమ్, ఉపాధ్యక్షుడిగా చీమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎర్ర శంకర్, కార్యదర్శిగా గుడ్డేటి ప్రవీణ్, సహాయకార్యదర్శిగా బొడ్డు గణేష్‌లు ఎన్నికయ్యారు. సమావేశంలో బోయ లింగస్వామి నల్ల చంద్రస్వామి, దుబ్బ రామకృష్ణ, బోయ రామచంద్రం, దేవేందర్, ఊదరి వెంకటేష్, లింగస్వామి, గణేష్, స్వామి పాల్గొన్నారు.

పోలీసులు తీరు మార్చుకోకపోతే ఉద్యమిస్తాం

● డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సునీత

ఆలేరురూరల్ : శ్రీసారబుడ్ల సావిత్రమ్మ, లక్ష్మారెడ్డి గోశాలపై దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోశాలపై దాడి చేసి వారిని వదిలిపెట్టి ఫిర్యాదు చేసిన బాధితులపై పోలీసులు బెదిరిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు టార్గెట్ చేస్తూ భయంభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సీఐ కొండల్‌రావు సివిల్ మ్యాటర్ విషయంలో జోక్యం చేసుకుంటూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. పోలీసుల తీరు మార్చుకోవాలని, లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కర్రె వెంకటయ్య, పుట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్, అడెపు బాలస్వామి, బేతిరాములు, ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కొలుపుల హరినాథ్, నాగరాజు, రచ్చ రామ్‌నర్సయ్య, పోరెడ్డి శ్రీనివాస్, పాండరి తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

సోనియా అనుగ్రహం కోసమే కాంగ్రెస్ తల్లి విగ్రహం

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : సోనియాగాంధీ కుటుంబం అనుగ్రహం కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణతల్లి విగ్రహ రూపాన్ని మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలోని తెలంగాణతల్లి విగ్రహానికి మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అదే గ్రామంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ఎం.దయాకరాచారి, సుర్వి మల్లేష్, ఊడుగు మల్లేష్, కొత్త పర్వతాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణతల్లి విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

టాస్కా మండల కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) యాదగిరిగుట్ట మండల కమిటీని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య ఆధ్వర్యంలో హడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు ధీకొండ జోగయ్య, రాగి సహదేవ్ సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముడుంబై జయమోహనాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా పులుగం చక్రపాణి, కోశాధికారిగా గంగసాని రామారావును నియమించారు. ఉపాధ్యక్షులుగా రాఘవుల శశికళ, కె.బాల్ నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా గుంటి యాదగిరి, సరాఫ్ బాలకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కోల అంజనేయులు, జిల్లా సమన్వయ కర్తగా రాగి సహదేవ్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.గోపాల్, నూకల సుధాకర్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా మేడి శివకుమార్‌తో పాటు పలువురిని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మణికంఠ వెంచర్‌లో అయ్యప్పస్వామి మహాపడిపూజ మంగళవారం ఘనంగా జరిగింది. బొనకుర్తి బాలచందర్ 18వ శభరియాత్రను పురస్కరించుకొని బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. కార్యక్రమంలో తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, అంజనేయులు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సాయిలు, స్వామి, అశోక్, నర్సింహ, రాము, రమేష్, రాజేష్, సుదర్శన్, వీరాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్‌లో పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి


మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులు

చేసుకోవాలిమోత్కూరు : దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సి పల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అన్నారు. పూర్వ విద్యార్థుల భారతి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.64 వేలు స్కాలర్ షిప్‌లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు పోచం నారాయణ, సోమనర్సయ్య, సోమయ్య, పాఠశాల హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, కె.చక్రధరరావు, ఎం.నరహరిశాస్త్రి, జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

గుండాల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ జలకుమారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎంఆర్ఐ అనసూర్య, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ ధనుంజయ్, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.
మోత్కూరు : ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన మోత్కూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ డి.రాం ప్రసాద్, డెప్యూటీ తహసీల్దార్ ఉపేందర్‌నాయక్, గిర్దావర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నష్టపరిహారం ఇప్పించాలని వినతి

భువనగిరిటౌన్: బస్వాపురం రిజర్వాయర్‌లో ఇళ్లు కోల్పోతున్న బీఎన్ తిమ్మాపురం బాధితులకు నష్ట పరిహారం ఇప్పించాలని భువనగిరి సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి మంగళవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. త్వరలో నిర్ణయం తీసుకుని అందరికీ పరిహా రం చెల్లిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని సత్తిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

● ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నాయకుల నిరసన
● తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై మండిపాటు


ఆత్మకూరు(ఎం): చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


యాదగిరిగుట్ట : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


సంస్థాన్ నారాయణపురం: పాలభిషేకం చేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ఏడాది పాలనలో భవనాల పేర్లు, తెలంగాణ తల్లి విగ్రహం మార్పు తప్ప పేదల తలరాతలను మార్చలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి విమర్శించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ గౌడ్, గడ్డం చంద్ర గౌడ్, దైవపూజ అశోక్, పేరబోయిన సత్యనారాయణ, సయ్యద్ బాబా, గ్యాదపాక క్రాంతి, దండబోయిన వీరేశం, యాకూబ్, ఎస్.కె దావూద్, కన్నె రాజు, కాటేపల్లి ముత్యం పాల్గొన్నారు.
గుండాల : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మందడి రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రాఘవులు, నాయకులు అట్ల రంజిత్‌రెడ్డి, దయాకర్, రాజు, అనిల్, నవాస్, రమేష్, వేణుగోపాల్‌రెడ్డి, బాలమల్లు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కోరె భిక్షపతి, యాస రంగారెడ్డి, సోలిపురం అరుణ, సోలిపురం ఉపేందర్‌రెడ్డి, కోరె వెంకన్న, గర్గాసు లింగయ్య, కోరె బీరప్ప, నాతి స్వామి, కొండపల్లి అబ్బసాయిలు పాల్గొన్నారు.

మహిళలను అవమానించినట్లే

మోత్కూరు : తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడమంటే మహిళలను అవమానపరచడమేనని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ తల్లిని ఎందుకు తెచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
బొమ్మలరామారం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మన్నె శ్రీధర్, ప్యారారం రాములు, సందెగల్ల పెద్దులు, కొండ్ర సాయి కుమార్, అన్నారం గణేష్, సందెగల్ల నవీన్, సంగి పరుశురామ్, మొరుగు బాల్‌రాజ్ పాల్గొన్నారు.
బీబీనగర్: ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మండలంలోని కొండమడుగు గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు చింతల సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్, అయిలయ్య, రమేష్, మున్నా పాల్గొన్నారు.


గుండాలలో ..

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ మార్పును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం, సర్వేల్, పుట్టపాక గ్రామాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్రి నరసింహ, చిలువేరు భిక్షం, తెలంగాణ భిక్షం పాల్గొన్నారు.
అడ్డగూడూరు : ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు పొన్నాల వెంకటేశ్వర్లు, కొణతం యాకుబ్ రెడ్డి, పూలపల్లి జనార్దన్ రెడ్డి, నాగులపల్లి దేవగిరి, తదితరులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం : మర్యాలలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

బొమ్మలరామారం : ఇందిరమ్మ ఇళ్ల సర్వే మండలంలోని హాజీపూర్‌లో మంగళవారం ప్రారంభమైంది. ఈ సర్వేను జెడ్పీ సీఈఓ శోభారాణి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, తహసీల్దారు శ్రీనివాస్ రావు ఉన్నారు.

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు

గుండాల: డిమాండ్ల సాధనకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశ వర్కర్లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. వారిలో ఆవుల సుజాత, మేకల కళమ్మ, ఉన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో మంగళవారం టీడీపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుంకరి జంగయ్య, నాయకులు నల్ల పర్వతాలు, కృష్ణతేజ, కోటేశ్వర్, నర్సింహ, మల్లేష్, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్‌రావు, గణేష్, శంకర్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన

భువనగిరిటౌన్ : ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న గ్రంథాలయ పాఠకులకు మంగళవారం పోటీ పరీక్షలపై రామచంద్ర మిషన్ ట్రైనర్ చేపూరి నరసింహచారి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అవగాహన కల్పించారు. పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.